రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు 8125972476

క్విక్ టుడే



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక 66 | సోమవారం 24 నవంబర్ 2025 | వెల : 3 రూ/.. | పేజీలు - 8




డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతుల కుమారుడు సూర్య ఎంగేజ్మెంట్ ఈ నెల 26 జరగనున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు.



# సత్యసాయి.. ప్రేమ గొప్పది



## సత్య సాయి శత జయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి

### మనుషుల్లో దేవుడిని చూసిన స్ఫూర్తిప్రదాత

### ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

హైదరాబాద్, నవంబర్23 (క్విక్ టుడే న్యూస్):

భగవాన్ సత్య సాయిబాబా ఆలోచనలు, ఆశయాలను ప్రజల్లో విస్తృతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సత్య సాయిబాబా జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడానికి సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు. పుట్టపర్తి హిల్ వ్యూ స్టేడియంలో జరిగిన సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ తో పాటు పలువురు ముఖ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సాయిబాబా సేవలను గుర్తుచేసుకున్నారు. మానవ రూపంలోని దేవుడు సాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో పాల్గొనడం గొప్ప గౌరవంగా ప్రకటించారు. "సాయిబాబా మనుషుల్లో దేవుడిని చూశారు. ప్రేమతో మనుషులను గెలిచారు. సేవలతో దేవుడిగా కొలువబడుతున్నారు. మానవులను ప్రేమించాలి. ప్రేమ గొప్పది. ప్రేమ ద్వారా ఏదైనా సాధించవచ్చని నిరూపించారు. సాయి మన మధ్యన లేకపోయినా వారిచ్చిన స్ఫూర్తి, భావన నిర్వహకుల అందరిలో కనిపిస్తోంది. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వాలు కూడా చేయలేని సేవలను బాబారు, వారి ట్రస్టు ద్వారా చేసి చూపించారు. ముఖ్యంగా ప్రతి వారూ చదువుకోవాలని ప్రభుత్వాలతో పోటీ పడి కేజీ టు పీజీ వరకు పేదలకు ఉచితంగా విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. విద్య, వైద్య, తాగునీటి సౌకర్యం కల్పించడంలో ఎంతో కృషి చేశారు. జీవితంలో చివరి దశలో మరణం తప్ప వేరే మార్గం లేదని అనుకున్న దశలో ఎంతో మందిని బతికించి దేవుడిగా కొలువబడుతున్నాడు. పాలమూరు లాంటి వలస జిల్లాలు కరువు కాటకాలతో కునారిల్లుతున్న కాలంలో, ప్రభుత్వాలు సైతం తాగునీటి సౌకర్యాలు కల్పించలేని కాలంలో సొంత జిల్లా పాలమూరు దాహర్తిని తీర్చారు. అనంతపురం జిల్లాలో తాగునీటి సౌకర్యం కల్పించారు. తమిళనాడు

మిగతా 2లో

## అంతర్జాతీయ స్థాయిలో గుర్తించేలా..

# గ్లోబల్ సమ్మిట్

### ఏర్పాట్లను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి

### డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో నిర్వహణ

హైదరాబాద్, నవంబర్23 (క్విక్ టుడే న్యూస్):

ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను

మిగతా 2లో



## భద్రతా మండలి

# సంస్కరణలు అత్యవసరం

### ప్రధాని మోదీ



జొహన్నెస్‌బర్గ్, నవంబర్23 (క్విక్ టుడే న్యూస్):

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సంస్కరణలు కచ్చితంగా చేపట్టాల్సిందేనని, ఇది అత్యవసరమని ప్రధాని మోదీ నొక్కానించి చెప్పారు. అంతర్జాతీయ పాలనా వ్యవస్థలకు ఈ సందేశాన్ని భారత్–బ్రెజిల్–దక్షిణాఫ్రికా త్రయం పంపించాలన్నారు. భారత్–బ్రెజిల్–దక్షిణాఫ్రికా(ఇబ్సా) నేతల సదస్సులో ఆయన ఆదివారం ఈ పిలుపునిచ్చారు. కృత్రిమ మేధ (ఏఐ)

మిగతా 2లో

## చరిత్ర సృష్టించిన

# భారత మహిళలు

### తొలి అంధుల టీ20 ప్రపంచకప్ కైవసం

### ఫైనల్‌లో నేపాల్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం



కొలంబో, నవంబర్23

భారత మహిళల అంధుల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. మొట్టమొదటిసారిగా నిర్వహించిన మహిళల అంధుల టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకుని సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. కొలంబో వేదికగా జరిగిన ఫైనల్‌లో నేపాల్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి విశ్వవిజేతగా నిలిచింది. టోర్నమెంట్ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత జట్టు, ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా టైటిల్‌ను ముద్దాడింది. ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. భారత బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు నేపాల్ బ్యాటర్లు తడబడ్డారు. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి నేపాల్ జట్టు 114 పరుగులు మాత్రమే చేయగలిగింది. అనంతరం 115 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు, కేవలం 12.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఖులా షరీర్ 27 బంతుల్లో 4 ఫోర్లతో అజేయంగా 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. నవంబర్ 11న ఢిల్లీలో

మిగతా 2లో

# క్రికెటర్ స్మృతి మంధన తండ్రికి గుండెపోటు

### సంగీత దర్శకుడు పలాశ్ ముచ్చల్‌తో వివాహం వాయిదా



ముంబై, నవంబర్23

ఉదయం వరకు పెళ్లి వేడుకలతో ఎంతో ఉత్సాహభరితంగా ఉన్న భారత మహిళా క్రికెట్ స్టార్, ఓపెనర్ స్మృతి మంధన ఇంట విచారకర వాతావరణం నెలకొంది. సంగీత దర్శకుడు పలాశ్ ముచ్చల్‌తో ఆదివారం జరగాల్సిన ఆమె వివాహం వాయిదా పడింది. స్మృతి మంధన తండ్రి శ్రీనివాస్ కు గుండెపోటు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. మహారాష్ట్రలోని సాంగ్లీలో ఆదివారం వీరి వివాహ వేడుక జరగాల్సి ఉండగా, ఈ అనూహ్య ఘటనతో వేడుకను నిలిపివేశారు. ఇటీవలే ముగిసిన ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్ 2025 గెలవడంలో స్మృతి మంధన కీలక పాత్ర పోషించింది. ఈ టోర్నమెంట్‌లో 9 ఇన్నింగ్స్‌లలో 434 పరుగులు చేసి, ఒకే ప్రపంచకప్‌లో అత్యధిక పరుగులు సాధించిన భారత క్రీడాకారిణిగా ఆమె రికార్డు సృష్టించారు. దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్‌లో భారత్ చారిత్రక విజయం సాధించి తొలిసారి ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది. ఈ మెగా టోర్నీ అనంతరం వివాహం చేసుకుని కొత్త జీవితం ప్రారంభించాలని స్మృతి నిర్ణయించుకుంది. వరల్డ్ కప్ గెలిచిన మైదానంలో స్మృతికి ఆమె ప్రియుడు పలాస్ ముచ్చల్ కొన్ని రోజుల కిందటే ప్రపోజ్ చేయడం తెలిసిందే. దీనికి సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. వీరి పెళ్లి సంగీత్ కార్యక్రమం కూడా ఎంతో హుషారుగా సాగింది.



# 53వ సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ నేడు ప్రమాణం

### ముగిసిన గవాయ్ పదవీకాలం

న్యూఢిల్లీ, నవంబర్23:

53వ భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ప్రస్తుత సీజేఐ బీఆర్ గవాయ్ పదవీకాలం ఆదివారంతో ముగిసిన నేపథ్యంలో, తదుపరి సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు అందుకోబోతున్నారు. ఈ పదవిలో ఆయన 2027 ఫిబ్రవరి 9 వరకు, దాదాపు 15 నెలల వరకు కొనసాగుతారు. హర్యానాలోని హిస్సార్ జిల్లాకు చెందిన సూర్యకాంత్ ఓ మధ్య తరగతి కుటుంబంలో 1962 ఫిబ్రవరి 10న జన్మించారు. కురుక్షేత్ర యూనివర్సిటీ నుంచి న్యాయశాస్త్రం మాస్టర్స్ డిగ్రీలో టాపర్‌గా నిలిచారు.

## మంత్రుల వాట్సాప్

# గ్రూప్ హ్యాక్

హైదరాబాద్, నవంబర్23 (క్విక్ టుడే న్యూస్):



తెలంగాణలో సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. ఈసారి ఏకంగా రాష్ట్ర మంత్రులనే లక్ష్యంగా చేసుకుని వారి వాట్సాప్ మీడియా గ్రూపులను హ్యాక్ చేశారు. ఎస్బీఐ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) కేవైసీ అప్‌డేట్ పేరుతో సాగుతున్న ఈ మోసం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనపై సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించి, ప్రజలకు కీలక హెచ్చరికలు జారీ చేశారు. హ్యాకర్లు ముందుగా మంత్రులు, వారి మీడియా సిబ్బంది ఉన్న వాట్సాప్ గ్రూపుల్లోకి వివిధ మార్గాల్లో చొరబడ్డారు. ఆ తర్వాత గ్రూప్ పేరు, డీపీ (డిస్‌ప్లే పిక్చర్)లను ఎస్బీఐ బ్యాంకు అధికారిక లోగో, పేరుతో మార్చేశారు. దీంతో గ్రూపులోని సభ్యులు దాన్ని నిజమైన సందేశంగా భ్రమపడేలా చేశారు. అనంతరం, "మీ ఎస్బీఐ ఖాతాకు ఆధార్ నంబర్ అప్‌డేట్ కాలేదు. ఈ–కేవైసీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయకపోతే ఈ రాత్రికి మీ ఖాతా శాశ్వతంగా బ్లాక్ అవుతుంది" అంటూ గ్రూపులో నకిలీ సందేశాలు పంపించారు. ఈ సమస్యను సులభంగా పరిష్కరించుకోవడానికి అంటూ ఓ ఏపీకే ఫైల్ లింక్‌ను కూడా షేర్ చేశారు. ఈ ఏపీకే ఫైల్

మిగతా 2లో

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
సోమవారం 24 నవంబర్ 2025
quicktodaynews.com


# అంతర్జాతీయ స్థాయిలో గుర్తించేలా..
# గ్లోబల్ సమ్మిట్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమ్మిట్‌కు ప్రపంచ వ్యాప్తంగా ప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఏర్పాట్లు అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని స్పష్టంగా చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 8, 9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ సమ్మిట్ కోసం మీర్‌ఖాన్‌పేట్‌లో జరుగుతున్న ఏర్పాట్లను ముఖ్యమంత్రి గారు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. వివిధ దేశాల నుంచి అంబాసిడర్లు,






ఉన్నతస్థాయి ప్రతినిధులు పాల్గొనే అవకాశం ఉందని, సమ్మిట్‌లో పాల్గొనే ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తరాదని చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సమ్మిట్ కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. పాసులు లేకుండా, సమ్మిట్‌తో సంబంధం లేని వ్యక్తులు ఎవరూ ప్రాంగణంలోకి రావడానికి వీలులేదని స్పష్టంగా చెప్పారు. శాఖల వారిగా నిర్దేశించిన అధికారులకు ప్రవేశం ఉండాలని, పార్కింగ్‌కు, బందోబస్తులో పాల్గొనే పోలీసులకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పనులను కూడా ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు ఉన్నారు.

తరువాయి పేజీ..




## సత్యసాయి.. ప్రేమ గొప్పది

రాష్ట్రంలో సైతం బాబా గారు సేవలను విస్తృత పరిచి ఈనాడు అందరి మనసుల్లో దేవుడిగా శాశ్వత స్థానం సాధించారు. మానవ సేవ మాధవ సేవ అని బోధించడమే కాకుండా సంపూర్ణంగా నమ్మి విశ్వసించారు. ఈనాడు 140 దేశాల్లో బాబాకి భక్తులు ఉండటమే కాకుండా వారంతా వివిధ మార్గాల్లో సేవలు అందిస్తున్నారు. సాయి శత జయంతి ఉత్సవాల్లో రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్లు, కేంద్ర మంత్రులు, రాష్ట్రాల మంత్రులు, దాదాపు 40 నుంచి 50 దేశాలకు చెందిన ప్రముఖులు ఎంతో మంది హాజరయ్యారంటే వారి ప్రత్యేకతను గుర్తు చేసుకోవలసిన అవసరం ఉంది. సత్య సాయిబాబా ఆలోచనలను, వారు అనుసరించిన విధానాలను ప్రజలకు చేరవేయడానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది.." అని చెప్పారు. అనంతరం ముఖ్యమంత్రి సాయి కుల్వంత్ హాలులోని సత్య సాయిబాబా మహాసమాధిని దర్శించుకున్నారు.



## భద్రతా మండలి సంస్కరణలు అత్యవసరం



దుర్వినియోగాన్ని నిరోధించేందుకు ప్రపంచం సామూహికంగా ఓ అంగీకారానికి రావాలన్నారు. ముఖ్యమైన సాంకేతిక పరిజ్ఞానం మానవుని కేంద్రంగా ఉండాలని, ఆర్థిక కేంద్రంగా ఉండకూడదని హెచ్చరించారు. కాగా రాఫెల్ విమానాలపై పాక్ మీడియా దుష్ప్రచారం చేస్తున్నదని ఫ్రెంచ్ నేవీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో రాఫెల్ విమానాలు కూల్చారన్నది అవాస్తవమని పేర్కొంది.

## మంత్రుల వాట్సాప్
## గ్రూప్ హ్యాక్



అత్యంత ప్రమాదకరమైన మాల్‌వేర్ అని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. పొరపాటున ఎవరైనా ఈ లింక్‌ను క్లిక్ చేసి, ఆ ఫైల్‌ను తమ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేస్తే వారి వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, లాగిన్ పాస్‌వర్డ్‌లు మొత్తం హ్యాకర్ల చేతికి చిక్కుతాయి. తద్వారా బ్యాంకు ఖాతాలను పూర్తిగా ఖాళీ చేసే ప్రమాదం పొంచి ఉంది.

## చరిత్ర సృష్టించిన
## భారత మహిళలు



ప్రారంభమైన ఈ టోర్నీలో భారత్, నేపాల్, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, శ్రీలంక, అమెరికా జట్లు పాల్గొన్నాయి. సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై 9 వికెట్ల తేడాతో గెలిచి భారత్ ఫైనల్‌కు చేరింది. ఈ చారిత్రక విజయం దేశంలో అంధుల క్రికెట్‌కు మరింత గుర్తింపు, ప్రోత్సాహం లభించడానికి మార్గం సుగమం చేస్తుందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.

## భారత్‌లో మళ్లీ సింధ్ ప్రాంతం విలీనం

### క్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, నవంబర్23:** పాకిస్థాన్‌లోని సింధ్ ప్రాంతం ఏదో ఒక రోజు తిరిగి భారతదేశంలో కలవొచ్చని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిన్న విశ్వ సింధీ హిందూ ఫౌండేషన్ నిర్వహించిన "సశక్త్ సమాజ్ – సమృద్ధ్ భారత్" కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "భౌగోళికంగా సింధ్ ప్రస్తుతం మనతో లేకపోవచ్చు. కానీ నాగరికత



పరంగా అది ఎప్పుడూ భారతదేశంలో అంతర్భాగమే. చరిత్రలో సరిహద్దులు ఎన్నోసార్లు మారాయి. ఎవరు చెప్పగలరు, భవిష్యత్తులో సింధ్ మళ్లీ మన దేశంలో కలవొచ్చేమో" అని ఆశాభావం వ్యక్తం చేశారు. సింధ్ ప్రాంతానికి చెందిన బీజేపీ సీనియర్ నేత, మాజీ ఉప ప్రధాని ఎల్.కె. అద్వానీని ప్రస్తావిస్తూ.. దేశ విభజనను సింధీ హిందువులు మానసికంగా ఎప్పటికీ అంగీకరించలేదని అన్నారు. సింధు నది పవిత్రత గురించి మాట్లాడుతూ, "హిందువులకు సింధు నది ఎంత పవిత్రమో, అక్కడి ముస్లింలు కూడా ఆ నది నీటిని మక్కాలోని 'జమ్ జమ్' నీటితో సమానంగా భావించేవారని అద్వానీజీ రాశారు" అని గుర్తుచేశారు.